ప్రతిపక్షం

www.prathipaksham.in

సోమవారం 06.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 196 పేజీలు:10 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu

చెలరేగిన టీమిండియా.. పాకిస్తాన్ ఓటమి 10

8న జడ్పీటీసీ అభ్యర్థుల ప్రకటన

ఒక్కో స్థానానికి ముగ్గురి పేర్లు సిఫారసు

- ఇప్పటికే పీసీసీకి చేరిన డీసీసీ జాబితాలు
- నేడు పరిశీలించనున్న కీలక నాయకులు
- రేపు సీఎం రేవంత్‌తో భేటీలో తుది నిర్ణయం
- వీలైనంత మేరకు ఏకాభిప్రాయానికే మొగ్గు
- కుదరకపోతే ఉపసంహరణ వరకు పెండింగ్
- ఇన్చార్జి మంత్రులు, ఎమ్మెల్యేల అభిప్రాయాల సేకరణ
- ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎంపిక డీసీసీలదే
- ఎంపిక కోసం చురుకుగా సాగుతున్న కసరత్తు



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 5: స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ తమ జడ్పీటీసీ అభ్యర్థుల జాబితాను ఈ నెల ఎనిమిదిన ప్రకటించనుంది. ఈ అభ్యర్థులను రాష్ట్ర స్థాయిలో పీసీసీ ఖరారు చేయనుంది. ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థుల పేర్లను డీసీసీల స్థాయిలోనే పరిశీలించి ప్రకటించనున్నారు. కాగా, జడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసేందుకు అర్హులను గుర్తించి ఒక్కో స్థానం నుంచి ముగ్గురి పేర్లతో జాబితాను ఆదివారం సాయంత్రానికి పంపాలని ఆయా జిల్లా పార్టీ కమిటీలను పీసీసీ ఆదేశించింది. ఈ విషయంలో ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు, జిల్లా మంత్రులు, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితర సీనియర్ నేతల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. స్థానికంగా మంచిపేరు, అందరినీ సమన్వయం చేసుకునే నేర్పు కలిగి, పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేసే నాయకుల పేర్లను సూచించాలని పేర్కొంది. స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా.. ఆయా ప్రాంతాలలో బీసీల నాయకత్వాన్ని బలపరిచేలా ఈ జాబితాలు ఉండాలని తెలిపింది. కాగా, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల నేతృత్వంలో జరిగిన పార్టీ ముఖ్యుల సమావేశాలలో ఏకాభిప్రాయంతో ఆమోదించిన పేర్లతో రూపొందించిన జాబితాలు ఇప్పటికే పీసీసీకి చేరినట్లు తెలిసింది. ఇక ఎంపీటీసీ, సర్పంచ్,

..:: మిగతా 2లో

'హరీశ్ రావు అంటే మేమే' అన్నట్టు కోటరీ నేతలు వ్యవహరిస్తున్నారు. ఈ కోటరీ నిర్వాకం వల్ల అసెంబ్లీ ఎన్నికలలో మెజార్టీ తగ్గడంతో పాటు లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్ కు గణనీయంగా ఓటు శాతం తగ్గిపోయింది. 2018లో 1 లక్షా 18 వేల మెజార్టీ వస్తే, అది కాస్త 2023 ఎన్నికలలో 40 వేల మెజార్టీ తగ్గింది. లక్షన్నర మెజార్టీ వస్తదనుకుంటే, 80 వేలకే పరిమితం అయింది. ఈ 80 వేల మెజారిటీ సైతం కేవలం హరీశ్ రావు సొంత ఇమేజ్, ఆయన చేసిన మంచి పనుల వల్లనే అన్నది సుస్పష్టం. ఎప్పుడు కూడా హరీష్ రావు లక్షల మెజార్టీ వైపు, రికార్డు ల వైపు ఆలోచించ లేదు. ఈ కోటరీ అత్యుత్సాహంతో లక్షన్నర మెజార్టీ అని రంకెలు వేశారు.

కొంప ముంచుతున్న కోటరీ

హరీశ్ రావు చుట్టూరా వారే!

ప్రజలు, కార్యకర్తలతో హరీశ్‌కు గ్యాప్

- ఎవరికీ చెప్పుకోలేక జనం ఇబ్బందులు
- మాజీ మంత్రి ప్రతిష్టకు తీవ్ర డ్యామేజీ
- అసెంబ్లీ ఎన్నికలలో 40 వేల ఓట్లు తగ్గాయి
- దందాలు , భూకబ్జాలు ఆర్థిక లావాదేవీలు!
- సంక్షేమ పథకాలలోనూ వారి చేతివాటం
- జర్నలిస్టులకిచ్చిన ప్లాట్ల మీదా కోటరీ నజర్
- నిఖార్సైన కార్యకర్తలలో తగ్గుతున్న ఉత్సాహం
- బీజేపీ, కాంగ్రెస్ ఎదుర్కోలేకపోతున్నవైనం
- హరీశ్ రావు ఇప్పటికైనా గమనించాలని వినతి

చిటుకుల మైసారెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, అక్టోబర్ 5: ఎప్పుడైనా ఎక్కడైనా రాజుకి సైన్యం బలం కావాలి కానీ, బలహీనతగా మారకూడదు. ఏ రాజుకి అయినా సైన్యం బలంగా ఉంటుందో అక్కడ రాజు శత్రువులను ఎదుర్కొంటూ సుపరిపాలన అందిస్తూ రాజ్యం సుభిక్షంగా ఉంటుంది. అదే సైన్యం రాజుకి బలహీనంగా మారితే రాజుకి రాజపీఠానికి ఎసరు వస్తుంది. అప్పటి నుండి రాజ్యానికి చిక్కులు తప్పవు. అది అక్షరాలా నిజం అనడానికి సిద్దిపేట శాసనసభ్యుడు, మాజీ మంత్రి హరీశ్ రావే నిదర్శనం. ఆయన చుట్టూ ఉండే కొందరు కోటరీ వల్ల హరీశ్‌కు, పార్టీకి నష్టం కలుగుతోందనడంలో అతిశయోక్తి లేదు. 20 యేండ్లుగా రికార్డు మెజార్టీల విజయాలతో సిద్దిపేట ప్రజల హృదయాలలో చెక్కు చెదరకుండా అభిమానం చాటుకున్న హరీశ్ రావుకు కొద్ది కాలంగా తన కోటరీ (కొందరి అనుచరులతో) వ్యవహార శైలితో ప్రజలకు , కార్యకర్తలకు విసుగు పుట్టిస్తుంది. హరీశ్ రావు ఎక్కడికి వెళ్లిన

..:: మిగతా 2లో

డార్జిలింగ్ ను వణికిస్తున్న వానలు

- కొండచరియలు విరిగిపడి 17 మంది మృతి
- అనేక మందికి గాయాలు: ఆస్పత్రులకు తరలింపు
- ఆగని వానతో సహాయక చర్యలకు ఆటంకం
- ప్రమాదకరంగా ప్రవహిస్తున్న ప్రధాన నదులు
- విచారం వ్యక్తం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ
- ఎలాంటి సహాయమైనా అందిస్తామని భరోసా
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

డార్జిలింగ్, అక్టోబర్ 5: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ జిల్లాలోని మిరిక్‌తో పాటు సుఖియా, పొఖారీ ప్రాంతాలలో కొండ చరియలు విరిగిపడుతున్నాయి. దీంతో ఇప్పటికే 17మందికి పైగా మృతిచెందారని సమాచారం. మృతులలో పలువురు చిన్నారులు ఉన్నారని పోలీసులు తెలిపారు. విపత్తు నిర్వహణ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. గాయపడినవారిని ఆస్పత్రులకు తరలించారు. నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. డార్జిలింగ్ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

..:: మిగతా 2లో

గాజా యుద్ధంలో విజయం మాదే

- హమాస్ ను నిరాయుధీకరణ చేసి తీరుతాం
- మా పౌరులు క్షేమంగానే తిరిగి వస్తారు
- గాజా నుంచి బలగాలను పూర్తిగా ఉపసంహరించం
- ట్రంప్ ప్రణాళికలోని తొలి దశ అమలుకు సిద్ధం
- ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ కీలక వ్యాఖ్యలు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబర్ 5: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యంతో యుద్ధం ముగింపునకు వస్తున్న వేళ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాపై చేస్తున్న యుద్ధంలో తమ దేశం విజయం సాధిస్తుందని అన్నారు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న తమ పౌరులు తిరిగి తమ దేశానికి చేరుకుంటారని చెప్పారు. ఏదేమైనప్పటికీ తాము హమాస్‌నిరాయుధీకరణకే ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో నెతన్యాహూ ఈ ప్రకటన చేశారు. అయితే, గాజా నుంచి బలగాల ఉపసంహరణకు ఇజ్రాయిల్ అంగీకరించబోదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో నెతన్యాహూ

..:: మిగతా 2లో

భారీ వానలతో నేపాల్ అతలాకుతలం

- వరద ప్రమాదాలలో ఇప్పటికే 51 మంది మృతి
- చుకురుగా కొనసాగుతున్న సహాయక చర్యలు
- మద్దతుగా రంగంలోకి దిగిన భారత సైన్యం
- గాయపడిన వారిని హెలికాప్టర్లలో తరలింపు
- జాగ్రత్తగా ఉండాలని బెంగాల్, సిక్కింకు హెచ్చరిక

ప్రతిపక్షం ప్రత్యేక ప్రతినిధి

ఖాట్మండు, అక్టోబర్ 5: నేపాల్‌ను కూడా భారీ వర్షాలు వీడడం లేదు. వానల కారణంగా సంభవించిన ప్రమాదాలలో మృతిచెందిన వారి సంఖ్య ఇప్పటికే 51కి చేరింది. తూర్పు నేపాల్‌లో వరదలు, కొండచరియలు విరిగిపడ్డాయి. ఇల్లాం జిల్లాలోనే 37 మంది ప్రాణాలు కోల్పోయారు. సూర్యోదయ, మంగ్సేబంగ్, దేవ్ మై ప్రాంతాలలోనూ మరణాలు సంభవించాయి. పలువురు గాయపడగా, అనేకమంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రభావిత ప్రాంతాలలో నేపాల్ సైన్యంతో పాటు పోలీసులు, ఇతర సిబ్బంది సహాయ చర్యలు కొనసాగిస్తున్నారు. భాగమతి, బిష్ణుమతి సహా పలు ముఖ్య నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలలోని ఇండ్లు, దుకాణాలలోకి వరద నీరు చేరుతోంది. నదీ పరీవాహక ప్రాంతాలలో రోడ్లపై ప్రయాణాలు చేయవద్దని అధికారులు సూచించారు. ఖాట్మండు సహా అనేక జిల్లాలలో అతిభారీ వర్షాలు కురిసి, ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశం ఉందని నేపాల్ వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది. నేపాల్‌లో సంభవించిన ప్రకృతి విపత్తుపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్

..:: మిగతా 2లో

బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ అంగీకరించింది

తొలి దశలో భాగంగా గాజాలోని బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని హమాస్‌కు కూడా పంపించినట్లు వెల్లడించారు.

9

ఆ శకలాల కిందే భూస్థాపితం చేస్తాం

భవిష్యత్తులో తమపై సైనిక దాడులకు పాల్పడితే భారతదేశానికి చెందిన యుద్ధ విమానాల శకలాల కిందనే ఆ దేశాన్ని భూస్థాపితం చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఆదివారం హెచ్చరించారు.

9

మా అభ్యంతరాలను గౌరవించాలి

అమెరికాతో వాణిజ్య వివాదాలను పరిష్కరించుకోవడానికి భారత్ కృషి చేస్తోందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. ఈ చర్చలలో భారత్ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను అమెరికా గౌరవించాలని ఆయన స్పష్టం చేశారు.

9

చిన్నారులకు దగ్గుమందు అవసరం లేదు

మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కోల్డ్రిఫ్ దగ్గు మందును వాడటం వల్ల కనీసం 14 మంది చిన్నారులు మరణించిన నేపథ్యంలో ఆదివారం అత్యవసరంగా అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖల కార్యదర్శులు, డ్రగ్ కంట్రోల్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది.

9